TIMES OF VARTHA (01-10-2025)_times of varha main (13-2).qxd 10/1/2025 7:12 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ బుధవారం, 01 - అక్టోబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 64 పేజీలు 08 వెల : 6/-


## కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా టిమ్స్

### నిమ్స్ తరహాలో స్వయం ప్రతిపత్తి: మంత్రి దామోదర



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
హైదరాబాద్‌లోని సనత్‌నగర్, కొత్తపేట, అల్వాల్‌లో టిమ్స్ ఆస్పత్రులను కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా తీర్చిదిద్దాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. కార్పొరేట్ ఆస్పత్రుల తరహాలోనే క్లినికల్ సర్వీసెస్, అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్, అకాడమిక్స్ విభాగాలు వేర్వేరుగా ఉండాలని సూచించారు. నిమ్స్ తరహాలో టిమ్స్‌లలోనూ స్వయం పాలన వ్యవస్థ ఉండాలన్నారు. త్వరలో సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభించనున్న నేపథ్యంలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమ్స్ తరహాలో మెడికల్ డైరెక్టర్, మెడికల్ సూపరింటెండెంట్‌తోపాటుగా చీఫ్ ఆపరేషనల్ ఆఫీసర్ కూడా ఉండాలన్నారు. ఏయే విభాగానికి ఎవరు బాధ్యులు, ఎవరి పని ఏంటి అన్నదానిపై జాబ్‌చార్ట్ ఉండాలని ఆదేశించారు



## బాకీ కార్డు..
## కాంగ్రెస్‌కు ఉరితాడు

### మాజీ మంత్రి, సిద్దిపేట ఎం ఎల్ఏ హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
కాంగ్రెస్ 'బాకీ కా ర్డు' ఆ పార్టీకి ఉరితాడైతదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎం ఎల్ఏ హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.జిల్లా కేంద్రంలోని త న క్యాంపు కార్యాలయంలో ఆయన పార్టీ శ్రేణులతో క లిసి మంగళవారం కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..100 రో జుల్లో ఇచ్చిన హామీలను నెరవేస్తామని చెప్పిన కాంగ్రెస్ స ర్కార్ 700 రోజులైనా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించా రు. రేవంత్ రెడ్డి అబద్ధపు మాటలతో పాలన కొనసాగి స్తూ సిఎం కుర్చీ విలువ తీశారని మండిపడ్డారు. ప్రతి గడపగడపకు ఈ కాంగ్రెస్ బాకీ కార్డును అందించి, ఆ పార్టీ మోసపూరిత పాలనపై ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజా సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త పథకాలు ప్రవేశపెట్టకుండా కెసిఆర్ పాలనలో అమలు చేసిన పథకాలను సైతం నిలిపి వేసిందని మండిపడ్డారు. అబద్ధపు హామీలను ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెనెక్కిందన్నారు. ప్రజలు ఇచ్చిన హామీలను అడుగుతారని రాహుల్ గాంధీ రాష్ట్రానికి రావడం లేదన్నారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ఎన్నికల ముందు అధికారం కోసం బాండ్ పేపర్లు రాసి ఇచ్చి పంచారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి లంరు బిందెల కోసం వేట కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. యూరియా కోసం రైతులు రోజుల తరబడి ఇబ్బంది పడుతుంటే పట్టించుకోని సర్కార్ ఊరికో మద్యం దుకాణం పెడతామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలను తాగుబోతులుగా మార్చడమే లక్ష్యంగా ఈ సర్కార్ పెట్టుకుందని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కెసిఆర్ నియమించిన నియామక పత్రాలను మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. మార్పు.. మార్పు అని గొప్పలు చెప్పుకున్న రేవంత్ రెడ్డి ప్రజలను ఇబ్బందిలోకి నెట్టారని ఆరోపించారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్స్ ఇవ్వకపోవడంతో సగం కళాశాలలు జీతాలు, కిరాయిలు ఇవ్వలేక మూసివేసే పరిస్థితి నెలకొందన్నారు. ఆరోగ్యశ్రీ నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో పేద ప్రజలకు వైద్య సేవలు బంద్ అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## దేశం గర్వపడేలా ఆడావు

### తిలక్ వర్మకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంస.. సీఎంకు బ్యాట్‌ను బహూకరించిన క్రికెటర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
ఆసియా కప్ 2025 ఫైనల్లో వీరోచిత ఇన్నింగ్స్‌తో పాకిస్తాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని అందించిన తెలుగు తేజం తిలక్ వర్మను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. మంగళవారం సాయంత్రం జూబ్లిహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని తిలక్ వర్మ, కోచ్ సలామ్ బయాచ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసిన సీఎం తిలక్ వర్మను సత్కరించారు. క్రికెట్ బ్యాట్, తన జెర్సీ సహా క్యాప్‌ను ముఖ్యమంత్రికి తిలక్ వర్మ బహూకరించాడు. తిలక్ వర్మ బహూకరించిన బ్యాట్‌తో రేవంత్ రెడ్డి తన కార్యాలయంలోనే షాడో బ్యాటింగ్ చేసి అలరించారు. ఆసియా కప్‌లో భారత్‌ను విజేతగా నిలపడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, దేశం గర్వపడే ఇన్నింగ్స్ ఆడావని తిలక్ వర్మను రేవంత్ రెడ్డి అభినందించారు. క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్జ్) చైర్మెన్ శివసేనా రెడ్డి, శాట్జ్ ఎండీ సోనిబాలా దేవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసియా కప్ ఫైనల్లో ఎంతో ఒత్తిడిలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన తిలక్ వర్మ.. ఛేదనలో ఒత్తిడిని జయిస్తూ సాధించిన ఇన్నింగ్స్ విశేషాలను సీఎం రేవంత్ రెడ్డితో పంచుకున్నాడు. తెలంగాణ క్రీడాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా తిలక్ వర్మను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ' తెలంగాణను దేశంలో నం.1 స్పోర్ట్స్ హబ్‌గా రూపుదిద్దాలి. అందుకు ఇప్పటికే తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డును ఏర్పాటు చేశాం. క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన సూచనల చేయటంతో పాటు ఆలోచనలను స్పోర్ట్స్ హబ్‌తో పంచుకోవాలి. క్రీడాశాఖ మంత్రి శ్రీహరి మాజీ రంజీ క్రికెటర్. శాట్జ్ చైర్మెన్ యువజన నాయకుడు, ఔత్సాహిక క్రీడాకారుడు. స్పోర్ట్స్‌లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు యంగ్ టీమ్ పట్టుదలతో పని చేస్తోంది. ఈ ప్రయాణంలో నువ్వు కూడా భాగం కావాలి' అని తిలక్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## స్థానిక ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి



2లో..

## ఆహార కల్తీని అరికడతాం



### డ్రంకెన్ డ్రైవ్ ప్రమాదకరం..ఉపేక్షించం: వీసీ సజ్జనార్

### సిటీ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
హైదరాబాద్ నగరంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తానని సిటీ నూతన పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అన్నారు. పోకిరీలు, ఆకతాయిలు, అల్లరిమూకలు ఎవరైనా.. మహిళలు, అమ్మాయిల జోలికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ సీపీగా మంగళవారం సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ 18వ అంతస్తులో సీపీ కార్యాలయంలో పండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య బాధ్యతలు చేపట్టారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీలు జితేందర్, శివధర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ అందుబాటులోకి తెచ్చిన అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగిస్తూ.. సరికొత్త ఏఐ టెక్నాలజీని వినియోగంలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఆధునిక టెక్నాలజీతో పూర్తిస్థాయిలో నేరాలకు చెక్ పెట్టేవిధంగా ప్రణాళికను సిద్ధం చేస్తామన్నారు.

## నా వాళ్లపై ఎందుకు.. నాపై కక్ష తీర్చుకోండి

### త్వరలో నిజాలు బయటపడతాయి

### కరూర్ ఘటనపై టివికె చీఫ్ విజయ్ వీడియో సందేశం



చెన్నై : కరూర్ తొక్కిసలాట సంఘటనపై సినీనటుడు, టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ తొలిసారి స్పందించారు. ఘటన తర్వాత అనుభవించిన మనోవ్యథ వెల్లడించారు. అదే సమయంలో సిఎం స్టాలిన్‌పైనా విమర్శలు ఎక్కుపెట్టారు. తన జీవితంలో అలాంటి సంఘటనను ఎదుర్కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వైపు ఎటువంటి తప్పు లేకపోయినా కేసు నమోదు చేశారని వ్యాఖ్యానించారు. 'నా జీవితంలో ఇంతటి బాధ ఎన్నడూ పడలేదు. నా హృదయం విలవిల్లాడి పోతోంది. ప్రచారంలో నన్ను చూసేందుకు జనం భారీగా తరలి వచ్చారు. నాపై వారు చూపుతున్న ప్రేమకు నేను ఎప్పుడూ కృతజ్ఞుడిని. అదే సమయంలో వారి భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. రాజకీయాలను పక్కనపెట్టి ప్రజలకు సురక్షితమైన ప్రాంతంలో సభ జరగాలనే నేను కోరుకున్నాను. అదే విషయమై పోలీస్ శాఖను అభ్యర్థించాను. కానీ జరగకూడనిది జరిగింది. అంతకు ముందు మేం ఐదు జిల్లాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించాం. కానీ ఒక్క కరూర్ లోనే ఎందుకు ఇలా జరిగింది.

TIMES OF VARTHA (01-10-2025)_times of varha main (13-2).qxd 10/1/2025 7:12 AM Page 2



## గ్రూప్ - 1 ఫలితాల్లో నిఖిత రెడ్డికి 386వ ర్యాంక్



సత్కరించి అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇటీవల ప్రకటించిన గ్రూప్ - 1 ఫలితాలలో 386వ ర్యాంకు సాధించి డీఎస్పీ శిక్షణకు ఎంపికైన నిఖిత రెడ్డిని నిజామాబాద్ అర్బన్ ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అభినందించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిఖిత రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు గుత్ప గ్రామానికి చెందిన నిఖిత సామాన్య రైతు కుటుంబంలో జన్మించి శ్రమను ఆయుధంగా మలుచుకొని కష్టపడి మొదట ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగం సాధించి అంతటితో ఆగిపోకుండా సమాజానికి మరింత సేవ చేయాలనే సంకల్పంతో గ్రూప్ - 1 లో డీఎస్పీ ర్యాంకు సాధించడం ఇందూర్ జిల్లాకు గర్వకారణం అన్నారు. నిఖిత సాధించిన ఈ విజయంతో జిల్లా పేరు ప్రతిష్టలను నలుమూలలకు చాటరన్నారు. నేటి యువతరం నిఖితను ఆదర్శంగా తీసుకోని, ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. నిఖిత భవిష్యత్ లో డీఎస్పీగా సమాజానికి ఉత్తమ సేవలందిస్తూ ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, ఇందూర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. నిఖిత రెడ్డి డీఎస్పీగా ఎంపికపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.

## రాబోయే యాసంగికి నానో యూరియా వాడండి

జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాబోయే యాసంగి కాలంలో రైతులు నానో యూరియాను వినియోగించాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సూచించారు. నానో యూరియా వాడకం వల్ల దిగుబడి పెరుగుతుందని, ఇది సంప్రదాయ యూరియా కంటే మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ఆయన జైతాపూర్ సొసైటీని ఆకస్మికంగా సందర్శించి, సొసైటీలో ఉన్న యూరియా, ఇతర ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని తేల్చి చెప్పారు. నిల్వలు సరిపడా ఉన్నాయని, రైతులు ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన సొసైటీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతులకు అవసరం ఉంటేనే యూరియా, ఎరువులను అందించాలని ఆదేశించారు. రైతులు నూతన పద్ధతులను పాటించి, అధిక లాభాలు పొందాలని గోవింద్ కోరారు. ముఖ్యంగా, రాబోయే యాసంగిలో నానో యూరియాను వాడాలని, దీని వల్ల భూసారం కూడా మెరుగుపడుతుందని వివరించారు. అలాగే, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరికోతలు చేపట్టే విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏవో సిద్దిరామేశ్వర్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నగరంలోని ఖలీల్ వాడిలో గల రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయ ఆవరణలో రోటరీ క్లబ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పాకాల నరసింహారావు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎందరో ప్రాణాలను కాపాడ వచ్చన్నారు. ఆరోగ్యవంతులైన వారు రక్తదానం చేయడం వల్ల వారి ఆరోగ్యానికి ఎటువంటి నష్టం జరగదని, రక్తం దానం చేయడం వల్ల రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు కానీ పురుషులు కానీ తిరిగి ఆరోగ్యవంతులు అవుతారని తెలిపారు. అంతేకాకుండా యాక్సిడెంట్ అయి రక్తం కోల్పోయిన వ్యక్తులకు రక్తం అందించడం వల్ల వారు పునర్జీ వితులవుతారని వివరించారు. కాబట్టి రక్తదానం మహాదానమని, అందుకే క్లబ్ తరఫున రక్తదాన శిబిరం నిర్వహించామని తెలియజేశారు. తమ క్లబ్ తరఫున ఇలాంటి ప్రజాసేవ కార్యక్రమాలు మరెన్నో నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గంజి రమేష్, రంజిత్ సింగ్ ఠాకూర్, డాక్టర్ వినోద్ పవర్, చంద్రశేఖర్, శంకర్, నీతి శేఖర్, సూర్య ప్రకాష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలు



టైమ్స్ఆఫ్ వార్త చింతకాని

ప్రొద్దుటూరు గ్రామంలో శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించినారు.

## మా తండాల్లో మా రాజ్యం కావాలి రిజర్వేషన్లలో గిరిజనుల ఆవేదన

- కలెక్టర్ కార్యాలయంలోని సూపర్డెంట్ మాల్యాకి వినతి పత్రం అందజేసిన గిరిజనులు
- 99% గిరిజనులున్న గ్రామాల్లో బీసీ రిజర్వేషన్ అన్యాయం కలెక్టర్ కి వినతి
- జనాభా శాతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలి : గిరిజనుల డిమాండ్
- వినతిపత్రాన్ని ఎన్నికల కమిషనర్ వరకు పంపించాలని గ్రామస్థుల విజ్ఞప్తి.
- న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

గిరిజనుల హెచ్చరిక



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనాభా శాతాన్ని పక్కనబెట్టి ఇష్టారాజ్యంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ రిజర్వేషన్లపై గిరిజనులు గట్టిగా ఆవేదన వ్యక్తం చేశారు. కురవి మండలంలోని బంచరాయితండ, బంగారి గూడెం, ల్లంపల్లి తండా, హరిదాస్ తండా, జగ్గయ్య తండా, గ్రామాల ప్రజలు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్ కార్యాలయంలోని సూపర్డెంట్ కి వినతిపత్రాలు సమర్పించారు. 4 గ్రామ పంచాయతీల ప్రజలు కలెక్టర్ సూపరింటెండెంట్ మాల్యా కు వినతిపత్రాన్ని అందజేస్తూ, "మా తండాల్లో 99% శాతం గిరిజనులే ఉన్నారు. కేవలం రెండు బీసీ కుటుంబాలు ఉన్నా, సర్పంచ్ పదవి బీసీ వర్గానికి రిజర్వు చేయడం మాకు తీవ్ర అన్యాయం అవుతోంది. ఇది మా హక్కుల హరింపు" అని పేర్కొన్నారు. అలాగే, "జనాభా శాతం ఆధారంగానే రిజర్వేషన్లు ఉండాలి. గిరిజనులు మెజారిటీగా ఉంటే, గిరిజనులకే ప్రాతినిధ్యం రావాలి. మా తండాల్లో మా రాజ్యం కావాలి. మేము కోరేది న్యాయమే" అని పెద్దలు ఒకే స్వరంతో డిమాండ్ చేశారు. వినతిపత్రంలో గిరిజనులు స్పష్టంగా పేర్కొన్నారు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వరకు ఫార్వర్డ్ చేసి తగిన న్యాయం జరిగేలా చూడాలని. "మా గళం కేవలం జిల్లాలోనే ఆగిపోకుండా, రాష్ట్ర స్థాయిలో ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లండి. మేము న్యాయం కోసం చివరివరకు పోరాడతాం" అని వారు అన్నారు. సూపరింటెండెంట్ మాల్యా మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆవేదనను, వారి వినతిని కలెక్టర్ కి నివేదిస్తానని, అలాగే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తాం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బానోత్ దేవేందర్ నాయక్, లూనావత్ విజయ్ నాయక్, భూక్య గోప నాయక్, లాల్ సింగ్ నాయక్, శోభన్ నాయక్, సక్రు నాయక్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గిరిజనులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ "మా తండాల భవిష్యత్తు మాకే నిర్ణయించుకునే హక్కు ఉంది. ఈ పోరాటం న్యాయం సాధించే వరకు ఆగదు" అని ప్రకటించారు.

## స్థానిక ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి




- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన దృష్ట్యా, ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది అందరూ క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున పక్కాగా కోడ్ అమలయ్యేలా చూడాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను మరోమారు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఓట్ల లెక్కింపు కోసం రెవెన్యూ డివిజన్ కేంద్రాల వారీగా కౌంటింగ్ హాల్ లను గుర్తించాలని అన్నారు. కాగా, ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుంచే నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం బోధన్ నియోజకవర్గ అధ్యక్షులుగా విఠల్ గౌడ్ నియామకం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం బోధన్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎడపల్లి మండలం, ఠాణాకలాన్ గ్రామానికి చెందిన అమర విఠల్ గౌడ్ నియ మితులయ్యారు. నియామక ప్రక్రియ, ఆశయాలు సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు ఈ నియామకాన్ని ఖరారు చేస్తూ, సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా కెంపుల నాగరాజు మాట్లాడుతూ. నూతన అధ్యక్షులు అమర విఠల్ గౌడ్ సంఘం పటిష్టతకు కృషి చేయాలని, నియోజక వర్గంలోని బహుజనుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని సూచించారు. తనపై ఉంచిన బాధ్యతపై అమర విఠల్ గౌడ్ మాట్లాడుతూ. ఈ పదవిని సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, బీసీల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. అమర విఠల్ గౌడ్ నియామక సందర్భంగా, సంఘం నాయకులు, కార్యకర్తలు ఆయనకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో సంఘం ఉమ్మడి జిల్లా ఇంఛార్జి పోతంకర్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుజిత్ సింగ్ ఠాకూర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల మురళి ఉన్నారు. అలాగే, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. రేవంత్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ శ్యామ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నవాతే ప్రతాప్, బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, ప్రధాన కార్యదర్శి సరిత శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యక్షులు లక్ష్మణరావు, శివకుమార్ ముదిరాజ్, కార్యదర్శులు పాక సురేష్, చింతకాయల రాజు, సుభాష్ పద్మ, అధికార ప్రతినిధి ఆమంది ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు మొండి అశోక్, ఆలె శ్యామ్ కుమార్, శివ, కృష్ణ మోహన్ తదితరులు అమర విఠల్ గౌడ్‌కు అభినందనలు తెలిపారు.

## "అమానుష కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం"

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశంలో అమానుష కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్య శోధక్ సమాజ్ 153వ వార్షికోత్సవం సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతూ శ్రామిక వర్గాలను కులాల వారిగా విభజించిన కుల వ్యవస్థకు దానిని కాపాడుతున్న సనాతన ధర్మాన్ని మనువాదాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో మహాత్మా జ్యోతిరావు పూలే సత్య శోధక్ సమాజ్ ను స్థాపించరని నేటికి 153 సంవత్సరాలు అవుతుందని, నేటికి దేశంలో కుల వ్యవస్థ ఉందని కేంద్ర ప్రభుత్వం అణగారిన కులాలలో కులతత్వాన్ని పెంచుతూ తమ రాజకీయ పునాదిని విస్తరించుకుంటున్నారనీ, గ్రామీణ ప్రాంతాలలో కుల వివక్షత ఉందని, కుల దురహంకారంతో కుల బహిష్కరణలు, హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. నేటి ప్రభుత్వాలు కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ ప్రచారం నిర్వహించాలని అన్నారు. కుల రహిత సమాజం కోసం పోరాటం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, న్యూ డెమోక్రసీ నాయకులు జె. పి. గంగాధర్, శివకుమార్, సత్యం, బండమీద నర్సయ్య, జి. రమేష్, నాతన్, రాజు, భాస్కర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు 9 దరఖాస్తులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కొత్తగా 2025 - 27 సంవత్సరానికి మద్యం దుఖానాలకు మొత్తం - 9 దరఖాస్తులు అందినట్లు నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే. మల్లారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా నిజామాబాద్ స్టేషన్ ఫరిదిలో మొదటిరోజు 2 దరఖాస్తులు రాగా మంగళవారం రెండో రోజు 7 దరఖాస్తులు వచ్చాయన్నారు. జీఎస్ఎల్ నెంబర్ - 015, నిజామాబాద్ టౌన్ - 1, జీఎస్ఎల్ నెంబర్ - 033 నవీపేట్ - 1, ఆర్మూర్ స్టేషన్ పరిధిలో - 2, జీఎస్ఎల్ నెంబర్ -066, ఆలూర్ - 1, జి ఎస్ ఎల్నమోదయ్యాయి నెంబర్ - 68, బాల్కొండ - 1, భీంగల్ స్టేషన్ పరిధిలో -1, జీఎస్ఎల్ నెంబర్ - 88, ఇందల్వాయి - 1 బచ్చు రాము, మోర్తాడ్ స్టేషన్ పరిధిలో - 2, జీఎస్ఎల్ నెంబర్ - 094, ఏరగట్ల కు 2 దరఖాస్తులు వచ్చినట్లు మల్లారెడ్డి వెల్లడించారు. దీంతో ఇప్పటివరకు నిజామాబాద్ జిల్లాలో 9 దరఖాస్తులు నమోదయ్యాయి.

## దుర్గామాత మండపాల వద్ద యజ్ఞ హోమాలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

దుర్గమాత మండపాల వద్ద శరన్నవ రాత్రి ఉత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. 9వ రోజు దుర్గామాత మహాదుర్గ, సిద్ధిదాత్రి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు జానకంపేట్, మంగల్పాహాడ్, దుబ్బతండా, ఏ ఆర్పీ క్యాంప్ ఠాణాకలాన్ తదితర గ్రామాల్లో దుర్గామాత మండపాల వద్ద వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య హోమం నిర్వ హించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించిన మహిళలు మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. జాన్కంపేట గ్రామంలో దుర్గా మండపంలో చిన్నారులను నవదుర్గ మాతల అవతారంలో అలంకరించారు. ఈ సందర్భంగా నవదుర్గ అవతారంలో ఉన్న బాలికలను వేద మంత్రోచ్చరణల మధ్య కన్యాపూజ నిర్వహించి వారికి వాయినాలు సమర్పించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో ఆయా గ్రామాల స్థానిక నాయకులు వందేమాతరం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
01-10-2025


# తిరుమల బ్రహ్మోత్సవాల్లో 'పేరిణి సతీష్' బృందం పేరిణి నాట్యం ప్రదర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తిరుమలలోని మాడ వీధుల్లో జరిగిన స్వర్ణ రథం, గజవాహన సేవ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా,ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో నిజామాబాద్ జిల్లాకు చెందిన ధనిత్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలోని పేరిణి సతీష్ బృందం ప్రదర్శించిన పేరిణి నాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





### అలరించిన పేరిణి నృత్య ప్రదర్శన:

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన నాట్య గురువు సతీష్ ఆధ్వర్యంలో మొత్తం 25 మంది నృత్య కళాకారులు పేరిణి నాట్యాన్ని ప్రదర్శించారు. బృంద సభ్యులు నీల యశశ్రీ, హర్షిత, లక్ష్మీ వైష్ణవి, లక్ష్మీ, సుమీష, త్రిశాల, హాసిని, బి.హర్షిత, సాయిశ్రద్ధ వంటి కళాకారుల అద్భుత ప్రదర్శన చూపరులను మంత్రముగ్ధులను చేసింది.

### 10 రాష్ట్రాల నుంచి 21 బృందాలు:

సోమవారం సాయంత్రం జరిగిన అద్భుతమైన గజ వాహన సేవలో మొత్తం 10రాష్ట్రాల నుండి 463 మంది కళాకారులతో కూడిన 21కళా బృందాలు తమ నైపుణ్య ప్రదర్శనలతో భక్తులను అలరించాయి. వీటితో పాటు టీటీడీ సంగీత కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య కార్యక్రమాలు కూడా భక్తులను ఆనంద డోలికల్లో ముంచెత్తాయి.

### తెలంగాణకు అరుదైన గౌరవం:

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పేరిణి నాట్య ప్రదర్శన నిర్వహించే అరుదైన అవకాశం తెలంగాణ రాష్ట్రం, నిజామాబాద్‌కు చెందిన పేరిణి సతీష్ బృందానికే దక్కింది. ఈ సందర్భంగా నాట్య గురువు సతీష్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఈ అవకాశం దక్కడం తమకు లభించిన గొప్ప గౌరవంగా పేర్కొన్నారు. కళాకారులందరూ సమన్వయంతో ప్రదర్శనను విజయవంతం చేశారని తెలిపారు.

# తెదేపా సీనియర్ నాయకుడికి పరామర్శ.

### పరామర్శించిన రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం.



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పారా కోటయ్య ను మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వారి స్వగృహంలో పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బోనకల్ మండల టీడీపీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, తెదేపా నాయకు లు భాగం రమేష్,మైనేని రవికుమార్ మరీదు బరకయ్య, సాంబయ్య తదితరులు ఉన్నారు

# చింతకాని లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### అమ్మవారి పూజ లో పాల్గొన్న

### బిలిఫ్ హాస్పిటల్ ఎం.డి మండెంపూడి రామజ్యోతి



టైమ్స్ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కేంద్రంలో సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సద్దులబతుకమ్మ పండుగ సందర్భంగా ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని బిలీఫ్ హాస్పిటల్ మేనేజింగ్, డైరెక్టర్,మండెం పూడి రామజ్యోతి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు అనంతరం దుర్గా దేవి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామజ్యోతి సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మాట్లాడుతూ ఖమ్మం వచ్చిన ఏడు సంవత్సరాల నుండి చింతకాని గ్రామ ప్రజలు బతుకమ్మ పండుగ వేడుకలకు వచ్చి ఇక్కడ బతుకమ్మ మీ అందరితో కలిసిపండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని, మంచి వాతావరణంలో ఇలాంటి పండుగలు మరెన్నో జరుపుకోవాలని, మీరు చేసే ప్రతి కార్యక్రమం ఎంతో గొప్పదని గ్రామ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కిలారు జగన్మోహన రావు, మాజీ సర్పంచ్ కిలారు సరోజిని,కాంగ్రెస్ జిల్లా నాయకులు కిలారు మనోహర్, బాబు, పొనుగోటి రత్నాకర్, గడ్డం కోటేశ్వర్రావు, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు ,షేక్జానిమియా, మస్త్యశాఖ అధ్యక్షుడు జలగనబోయిన కృష్ణ, మాజీ ఎంపీటీసీ రాంబాయి, రహమతుల్లా, కోల నాగేశ్వరావు, షంషుద్దీన్,యూత్ సభ్యులు మరియు వివిధ పార్టీల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఖమ్మం అడిషనల్ డీసీపీ రామానుజానికి కాంగ్రెస్ నాయకుల సన్మానం.



టైమ్స్ఆఫ్ వార్త ఖమ్మం

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ అదనపు డీసీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బొజ్జా రామానుజాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీపీని శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు.నగర పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం కావాలని,ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించాలని కోరుతూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రామానుజం అందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్ భాయ్,ఒంటికొమ్ము శ్రీనివాస రెడ్డి, చల్లా రామకృష్ణ రెడ్డి,మొగిలిచర్ల సైదులు,వలీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన అంబటి వెంకటేశ్వరావుని సన్మానించిన కాంగ్రెసా న్నయకులు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బొర్ర శేషగిరిరావు, మాజీ ఎంపీటీసీ బొర్రప్రసాద్రావు, మాజీ సర్పంచ్ కాంద్రపిచ్చయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ, నాగులవంచ సొసైటీ డైరెక్టర్లక్ష్మీ నారాయణ,పాతర్లపాడు గ్రామ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆనందరావు, కాంగ్రెస్ నాయకులు మద్దినేని నాగేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, కంచుమర్తి రమేష్, వట్టికొండ నాగేశ్వరరావు, నల్లబోతు వెంకటేశ్వర్లు, ఎక్స్-వార్డ్ మెంబర్ సైదులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ప్రజా ప్రతినిధుల పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంగళవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందన్, తెలంగాణ విత్తన అభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, గడీల శ్రీరాములు, నిజామాబాద్ మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నాగేష్ రెడ్డి లు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించారు. అనంతరం లక్ష్మీ నర్సమ్మ పార్థివ దేహానికి అదేవిధంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు. అదేవిధంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషుల తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి




### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాలో చేపట్టిన సమీకృత గురుకులాల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యే లాగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ స్థలంలో జరుగుతున్న పనులను మ్యాప్ ప్రకారం పరిశీలించారు. అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని, ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాల మేరకు నిర్మాణ పనులు ఉండాలని అన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేదుకు ఈ స్కూల్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు నిర్మిస్తున్నట్లు, విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేసినట్లు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆకాడమిక్ బ్లాక్ మార్చి లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని బ్లాకులకు సంబంధించి డ్రాయింగ్ లు సమర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి,సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

టైమ్స్ఆఫ్ వార్త చింతకాని



శ్రీదుర్గ యూత్ ఆధ్వర్యంలో 13వ వార్షికోత్సవంలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎద్దఎత్తునగ్రామప్రజలు మరియు పరిసర గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోదుర్గా యూత్, నిర్వాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మునుకుంట్లసు బ్బారావు, అంబటి వెంకటి, సీలివేరు సైదులు, సామినేని బాబూరావు, తోటకూరి వెంకట నరసయ్య, ఆలస్యంరవి, కొండాగోపి, రౌతు అప్పారావు, తోట కూరిచిన్న, వెచ్చమంగ పతిరావు, సామినేనిఅప్పారావు,కందరబోయిన కొండలు, బైరు శ్రీరాములు,బైరు రామయ్య,కందిమల్లవీరబాబుబైరువెంకటేశ్వర్లు,కందిమల్ల రవి, కందిమల్ల రామారావు, కసానిబాల కుమార్గౌడ్, తురక వెంకన్న, వీరనాగులు, బహటం సురేష్, రాజు, అనగాని రామయ్య, అనగాని సాయిరాం, గణేష్, బొల్లికొండ నాగరాజు, అనగానిసైలు, యేసు గోపయ్య, బైరుశ్రీను, బైరు అప్పారావు, కందిమల్ల జలయ్య, పుల్లయ్య, పొల్లంపెల్లివెంయ్య అనగాని వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి పార్థివ దేహానికి నివాళి

టైమ్స్ఆఫ్ వార్త చింతకాని

నెమలికొండ బ్రహ్మచారిభార్య లక్ష్మి పార్థివదేహానికి నివాళి అర్పించిన మత్కేపల్లిమార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు పాతర్లపాడు గ్రామశాఖఅధ్యక్షుడు బొర్ర శేషగిరిరావు, మాజీ సర్పంచ్, కాంద్రపిచ్చయ్య,మాజీ ఎంపీటీసీ బొర్ర ప్రసాద్రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ, సొసైటీ డైరెక్టర్లక్ష్మీనారాయణకాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మద్దినేననాగేశ్వరరావు, నల్లబోతు వెంకటేశ్వరరావు, కంచుమర్తిరమేష్, వట్టికొండనాగేశ్వరరావు, మాజీ వార్డు సభ్యుడుసైదులు,తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.



# "ఎర్రపాడులో ఘనంగా సద్దాల బతుకమ్మ సంబరాలు"

### రాష్ట్రంలోనే ప్రత్యేకంగా అతిపెద్ద బతుకమ్మ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / కామారెడ్డి

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం ఎర్రపాడు గ్రామంలో బతుకమ్మ వేడుకలు గ్రామస్తులు మహిళలు అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు.ఇక్కడ ప్రత్యేకత కేవలం పువ్వులతోనే బతుకమ్మను పేర్చడం తరతరాలుగా వస్తున్న ఆనవాయితీగా ఈ గ్రామస్తులు దీన్ని తూచా తప్ప కుండా పాటిస్తూ కేవలం పువ్వులతో మాత్రమే బతుకమ్మను పెద్ద ఎత్తున పేర్చి సంబరాలు జరుపు కుంటారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే కాకుండా చుట్టుపక్కల జిల్లాలో కన్న ఎక్కువ ఎత్తులో ఈ గ్రామంలో బతుకమ్మను పేరుస్తారు. ఈ గ్రామంలో ఉన్న బతుకమ్మలు రాష్ట్రంలో ఎక్కడ ఇంత పెద్దవిగా ఉండవని ఈ గ్రామస్తులు చెప్తుంటారు. ఇక్కడ మహిళలు గ్రామంలో పెద్దలు అందరు పోటీ పడి బతుకమ్మలను తీర్చి దిద్దుతారు. మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొని బతుకమ్మ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, జలంధర్ రెడ్డి, కపిల్ రెడ్డి, రాజారెడ్డి, సాయిరెడ్డి, మల్లేష్ రెడ్డి, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-10-2025)_times of varha main (13-2).qxd 10/1/2025 7:12 AM Page 4

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
01-10-2025


# 5 నుంచి అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మినీ కాన్ఫరెన్సు హాల్ లో మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., ముందస్తుగా పంట వేసిన ప్రాంతాలలో దిగుబడులు వస్తున్న దృష్ట్యా అక్టోబర్ 5వ తేదీ నుంచి జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తెచ్చేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా ప్రాంతాలలో పంట దిగుబడులు చేతికి అందే సమయానికి రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండే రీతిలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్నిమౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని, టార్పాలిన్లు, హమాలీలు, తూకం యంత్రాలు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటవెంటనే జరిగేలా ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి జె. గోవిందు, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

## భవాని దీక్షలో ప్రసాదాన్ని స్వీకరిస్తున్న భవానీలు

టైమ్స్ఆఫ్ వార్త చింతకాని



నాగులవంచ గ్రామంలో కచ్చేరి సెంటర్లో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గా యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పినటువంటి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి దగ్గర దీక్ష చేపట్టిన భవానీలు అందరు కూడా కలిసికట్టుగా అమ్మవారి భజనలు చేసుకుంటూ ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది.

## చండీయాగ హెూమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన దుర్గా పరమేశ్వరి మాత మందిరంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన "మహా చండీయాగం" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీ ( అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి, అదనపు డీసీపీ ( ఏఆర్ ) రామచంద్రరావు, అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీస్ ) అంకిత్, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) కిరణ్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వీయ, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహన్తో, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాజశ్రీ, ట్రేని కలెక్టర్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్ ఏసీపీ లు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధానంలో సామూహిక కుంకుమార్చన..

**మహాఅన్నప్రసాద వితరణ..**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రంలో దసరాశరన్నవరాత్రులను పురస్కరించుకొని, యువజన సంఘం వారు నెలకొల్పిన నవదుర్గామాత సన్నిధానంలో, అమ్మవారు భక్తులకు దుర్గాదేవి అవతారంలో దర్శనిమిచ్చారు.దుర్గమాత సన్నిధానంలో సుహాసినులచే కలశం, ఏర్పారుచుకొని, గణపతి గౌరీ మాతను పసపుతో చేసి, గణపతి గౌరీ పూజి జరిపించి, సామూహిక కుంకుమార్చన, మహాసరస్వతి, మహాలక్ష్మి, మహాకాళి,అమ్మవార్ల అష్టోత్తర నామాలతో నరసింహుల సురేష్ శాస్త్రి జరిపించారు.కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాదంలో అధికసంఖ్యలో భక్తులు, గ్రామప్రజలు పాల్గొని అమ్మవారి ప్రసాదంగా స్వీకరించారు.కమిటి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శామియానాలు, మంచినీటి సౌకర్యం కల్పించింది.రేపు మహిషాసు రిమర్ధినిగా అమ్మవారు దర్శనం ఇయ్యానున్నారు.

## వృద్ధులకు బట్టలు, సరుకులు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని బురద గూడెం త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవి మహంకాళి దేవాలయం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని శ్రీరాంపూర్ లో గల శ్రీ సాయి అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు మంగళవారం బట్టలు భోజన సామాగ్రి, అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సతీష్ భవాని మాట్లాడుతూ, దేవి శరన్నవరాత్రుల పురస్కరించుకొని, దసరా పండుగ పర్వదినం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వృద్ధులకు బట్టల తోపాటు దసరా పండుగ రోజున భోజనానికి సరిపడా భోజన సామాగ్రి, సరుకులు అందజేయడం జరిగిందని తెలిపారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని వేడుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఏ సంస్థలోనైనా ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ అనేది అనివార్యమని సింగరేణి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ, ప్రముఖ పారిశ్రామికవేత్త ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్ లు తెలిపారు. దుస్స శ్రీనివాస్ సింగరేణి ఏరియాలో కార్యాలయ సూపరింటెండెంట్ విధులు నిర్వహించి, మంగళవారం పదవి విరమణ పొందుతున్న సందర్భంగా పట్టణంలోని సీఈఆర్ క్లబ్లో నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ, ఏరియా ఉన్నత అధికారులు, ప్రముఖ పారిశ్రామికవేత్త ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్ లు దుస్స శ్రీనివాస్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఏరియా జీఎం రాధాకృష్ణ, పారిశ్రామికవేత్త సిరాజ్ ఉర్ రెహమాన్ లు మాట్లాడుతూ, క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన ఉద్యోగిగా గత 36 సంవత్సరాలుగా శ్రీనివాస్ సింగరేణికి సేవించిన సేవలను కొనియాడుతూ, ఉద్యోగులు ఆయనను ఆదర్శంగా తీసుకొని, చక్కగా పనిచేయాలని సూచించారు. శ్రీనివాస్ పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వజీర్ సుల్తాన్, సివి రమణ, వి రవి, కొప్పుల సత్యం, ఈగ కనకయ్య, ఎస్ స్వామి, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది అనివార్యమని, పదవి విరమణ అనంతరం ఉద్యోగి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. పట్టణ మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్ రాజ్ కుమార్ మంగళవారం పదవీ విరమణ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ, పట్టణ మున్సిపాలిటీలో రాజ్ కుమార్ తన సేవా కాలంలో చూపిన విధేయత, నిజాయితీ, పద్ధతి, శ్రమను ప్రశంసించారు. పట్టణ పురపాలక అభివృద్ధిలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని తెలిపారు. రాజ్ కుమార్ భవిష్యత్తులో ఆరోగ్యంగా, ఆనందంగా, శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి రాజేశ్వరి, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు ఈ వసంత్, విమల రాణి, వినయ్ శామ్యూల్, వార్డ్ అధికారులు, బిల్ కలెక్టర్లు, ఎలక్ట్రీషన్ కుమారస్వామి, జూనియర్ అకౌంటెంట్లు, మున్సిపల్ సిబ్బంది, వివిధ రాజకీయ నాయకులు, రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి.. 7 మంది అరెస్ట్

**రూ.4,620 నగదు, 5 సెల్‌ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్

మాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. సమాచారం మేరకు మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ సిబ్బందితో కలిసి మంగళవారం దాడి చేసి, 7 మందిని అరెస్ట్ చేశారు. వారివద్ద నుంచి రూ.4,620 నగదు, 5 సెల్‌ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్

**ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లాలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించి, సహకరించాలని సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి) నీ పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహణకు సహకరించాలన్నారు, ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటీని, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రేనర్స్ ప్రవీణ్ తెలిపారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ సిపిఓ అశోక్, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డిపిఓ హరిప్రసాద్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ ఆర్టీవో జైపాల్ రెడ్డి, ట్రైనింగ్ మేనేజ్మెంట్ డిఇఓ దక్షిణామూర్తి, మెటీరియల్ మేనేజ్మెంట్ అదనపు కలెక్టర్ రెవిన్యూ అనిల్ కుమార్, ఎక్స్పెండిచర్ వెంకటేశ్వర్లు, అబ్జర్వర్ మేనేజ్మెంట్ డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, బ్యాలెట్ పేపర్ డిఆర్డిఓ మధుసూదన రాజు, మీడియా కమ్యూనికేషన్ మేనేజ్మెంట్ డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, హెల్ప్లైన్ గ్రీవెన్స్ పుల్లారావు, నివేదికలు సమర్పణ జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎంసిఓసి, ఎక్స్పెండిచర్ అకౌంట్స్, మానిటరింగ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, హౌసింగ్ పీడీ హనుమ, నియమించడం జరిగింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి మండలానికి ముగ్గురు చొప్పున అధికారులు నియమించడం జరిగింది, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి,వీడియో వింగ్, తదితర ఎన్నికల నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అధికారులను నియమించి ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సురేష్ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ మార్నేని వెంకన్న, బిజేపీ కె.శ్యామ్ సుందర్, మలోత్ బాబు, టిడిపి పి.బి.రామారావు, సిపిఐ టి.సందీప్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షలు రాఘవ రెడ్డి, మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం

- మండల తహశీల్దార్ సతీష్ కుమార్
- మండల పరిధిలో భూ వివాదం పరిష్కారం
- కృతజ్ఞతలు తెలిపిన బాధితురాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతన ఆర్ఓఆర్ భూభారతి చట్టం - 2025 ప్రవేశపెట్టడం జరిగిందని మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని భూ సమస్య భూభారతి చట్టంతో పరిష్కారం కాగా మంగళవారం బాధితురాలు మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు, మంచిర్యాల ఆర్డీఓ జి శ్రీనివాస్ రావు కు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు, మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ, మండల పరిధిలో తమ భూమి తన నాన్న, పెదనాన్న పేరుతో జాయింట్ పట్టా మార్పు కొరకు గత నాలుగు సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నానని, సమస్యను పరిష్కరించాల్సిందిగా అప్పటి జిల్లా కలెక్టర్ దృష్టికి సైతం తీసుకువెళ్లినప్పటికీ నాలుగు సంవత్సరాలుగా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంతో మండల తహశీల్దార్ సతీష్ కుమార్ మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, మంచిర్యాల కలెక్టర్, ఆర్డీవో ల ప్రత్యేక చొరవతో తమ భూ సమస్య పరిష్కరమైందని వివరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, భూభారతి రెవెన్యూ చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని, భూ వివాదాలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయబ్ తహశీల్దార్ సంతోష్, ఆర్ఐ గణపతి రాథోడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



TIMES OF VARTHA (01-10-2025)_times of varha main (13-2).qxd 10/1/2025 7:12 AM Page 5



# రాజేశ్వరి జేరిపోతుల జన్మదినం సాయి భోజన్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



సామాజిక సేవకురాలు, ట్రస్ట్ వ్యవస్థాపకురాలైన, ప్రముఖ విద్యావేత్త రాజేశ్వరి జేరిపోతుల జన్మదినం సందర్భంగా జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుల, సేవకుల సహకారంతో ఆసుపత్రిలోని గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్త లు డాక్టర్ కాంపల్లి శంకర్ , రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ ట్రస్ట్ తో ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ లు సూచించారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, ఒడ్డూరి రాజకుమారి, హరిబాబు, భీమన్న, ఆరెల్లి కుమార్, దాతలు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో సింగరేణి ఆధ్వర్యంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ హాజరై, వేడుకలు ప్రారంభించారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని మహిళలు బతుకమ్మలను అందంగా అలంకరించుకొని, పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం, ఇల్లందు క్లబ్ కు భారీగా తరలివచ్చారు. ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, ముందుగా మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి యాజమాన్యం నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలకు తరలివచ్చిన మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని వేడుకున్నారు. అనంతరం అందంగా అలంకరించిన ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జివిటిసి మేనేజర్ శంకర్, సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డివైసీఎంఓ డాక్టర్ మధుకుమార్, ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకట్ రెడ్డి, ఏరియా ఉన్నత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏరియాలో 56శాతం బొగ్గు ఉత్పత్తి

**ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



ఏరియాలో సెప్టెంబర్ మాసంలో 56శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు సింగరేణి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ నెలలో ఏరియాలో సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమం గురించి వివరించారు. సెప్టెంబర్ మాసంలో ఏరియాలోని కేకే 5 గని 101శాతం, కాసీపేట గని 62శాతం, కాసిపేట-2 గని 71శాతం, శాంతిఖని గని 54శాతం,కేకే ఓసిపి 48శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన వివరించారు. సెప్టెంబర్ నెలలో భూగర్భ గనులతో 73శాతం ఉత్పత్తి సాధించగా, ఓసిపి లతో 48శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన తెలిపారు. వార్షిక లక్ష్యసాధనలో సెప్టెంబర్ మాసం వరకు ఏరియా 60 శాతం లక్ష్యాన్ని సాధించిందన్నారు. ఏరియాలో సెప్టెంబర్ మాసంలో 0.98 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయగా, రైలు మార్గం ద్వారా 22 రేకులతో 0.87లక్షల టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 0.11 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని, అదేవిధంగా సెప్టెంబర్ మాసంలో ఓసిపిలలో 0.48 ఎల్బిసిఎం ఓబి ని వెలికి తీయడం జరిగిందని వివరించారు. ఏరియాలోని కేకే గని మాత్రమే 101శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని, వార్షిక ఉత్పత్తిలో 181 శాతం సాధించిందని, కేకే 5 గని అధికారులకు,సూపర్వైజర్లకు,ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలియజేశారు. కేకే 5 గనిని ఆదర్శంగా తీసుకొని, మిగిలిన గనులు సైతం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కోరారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా తమ విధులు నిర్వహిస్తూ, ఏరియాకు వంద శాతం రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఏరియాలో యువ కార్మికులు అధికంగా విధులకు గైర్హాజరు కావడంతో ఆ ప్రభావం ఉత్పత్తిపై చూపుతుందని, కార్మికుల హాజరు పెంచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, నోడల్ అధికారులతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలన్నారు. మాస్టర్ ట్రైనర్లతో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులున్నారు.

# టిఎన్జీవో హౌసింగ్ సొసైటీలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని నస్పూర్ లో గల టీఎన్జీవో హౌసింగ్ సొసైటీలో సోమవారం టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. హౌసింగ్ సొసైటీ మహిళ సభ్యులందరూ తీరొక్క రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి, హౌసింగ్ సొసైటీ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆటపాటలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయ పద్ధతిలో ఆడి పాడారు. అనంతరం గోదావరి నదిలో బతుకమ్మలను నిమర్జనం చేసి, పసుపుతో చేసిన గౌరమ్మ పూజించిన ఆడపడుచులు పసుపు, కుంకుమ వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, సహజ సిద్ధమైన ప్రకృతి అందాలను, పూల సౌందర్యాన్ని, స్త్రీశక్తి స్ఫూర్తిని కలగలిపిన పండుగే బతుకమ్మ పండుగ అని తెలిపారు. ఈ పండుగలో భాగంగా మహిళలందరూ ఒక్కచోట చేరి, పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ ఆడుతూ పాడుతూ ఆరాధిస్తారని, ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాకుండా తెలంగాణ సమాజంలోని ఐక్యత, స్త్రీల గౌరవాన్ని ప్రతిబింబించే వేడుక అని వివరించారు. ఈసందర్భంగా తెలంగాణ టీఎన్జీవో మహిళ సభ్యులందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యనిర్వాహక సభ్యులు, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, హౌసింగ్ సొసైటీ ఉత్సవ కమిటీ కార్యనిర్వహక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్, ఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, జిల్లా టీఎన్జీవో సభ్యులు, టీఎన్జీవో ఉత్సవ కమిటీ మహిళల సభ్యులు పాల్గొన్నారు.



# అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఏ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించబడిన అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మండల స్థాయిలో మండల తహశీల్దార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పకడ్బందీగా చేపట్టాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సభలు, సమావేశాల కొరకు అనుమతి జారీ చేయడం జరుగుతుందని, సంబంధిత సమాచారాన్ని ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించినట్లయితే నిబంధనలకు లోబడి ఖర్చుల పరిశీలన చేస్తారని వివరించారు. సరైన అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫ్లయింగ్ సర్వేయలెన్సు టీం, స్టాటిస్టిక్ సర్వేయలెన్సు టీం, వీడియో సర్వేయలెన్సు టీం లలో ఒక ఇంజనీర్, ఒక పోలీసు శాఖ సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్సెస్, రవాణా, శిక్షణ, సామాగ్రి నిర్వహణ, ఖర్చుల పరిశీలన, పరిశీలకులు, బ్యాలెట్ పేపర్ - పోస్టల్ బ్యాలెట్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్ లైన్, ఫిర్యాదులు-పరిష్కారాలు, ఓటర్ స్లిప్పుల పంపిణీ, నివేదికలు, వెబ్ కాస్టింగ్, ఫలితాల పర్యవేక్షణ అంశాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేలా సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులు విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల ప్రకటన వెలువడినందున ఎన్నికల కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, శిక్షణ నోడల్ అధికారి శంకర్ లతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ రోజున ఓటర్ల గుర్తింపు పరిశీలన, బ్యాలెట్ పేపర్ జారీ, వేలుపై సిరాచుక్క, ప్రిసైడింగ్ అధికారి డైరీ, బ్యాలెట్ అకౌంట్ నిర్వహణ, చాలెంజ్, టెండర్ ఓట్ల జారీ విధులను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకంతో రుణ సదుపాయం కల్పించి, వ్యాపారాలు నిర్వహించి, ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమం దృష్ట్యా అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఈ క్రమంలో పాత మంచిర్యాల ప్రాంతంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, సంబంధిత గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి..

**రామగుండం అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబంతో కలిసి ఆనందంగా జీవించాలని రామగుండం అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ తెలిపారు. పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి మంగళవారం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందుతున్న నలుగురు పోలీసు అధికారులు, కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న పోలీస్ అధికారుల దంపతులనుహాశాలువా, పూలమాలతో సత్కరించి, జ్ఞాపిక అందచేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు పదవీ విరమణ పొందిన ఆర్ శ్రీహరి ఆర్ఎస్ఐ, బి భాస్కర్ ఏఎస్ఐ, కె రమేష్ ఏఆర్ ఎస్ఐ, సిహేచ్ లక్ష్మయ్య హెడ్ కానిస్టేబుళ్లు లు కలరు. ఈసందర్భంగా రామగుండం అడిషనల్ డిసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా ఎంపికై,అంచలంచలుగా పదోన్నతి పొంది, కుటుంబ సభ్యుల సహకారంతో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంఘ విద్రోహక శక్తులతో పోరాడి, యాంటి ఎక్స్ట్రీమిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలకపాత్రను పోషించి, విజయవంతంగా పదవి విరమణ పొందడం అభినందనీయమన్నారు. గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘ విద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాం తంగా ఉ ఒడడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తి ంచడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవి విరమణ అధికా రులు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను గౌరవంగా ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపారు.ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్ , హెచ్ టీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు హమోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేషం, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు...



**టైమ్స్ ఆప్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదొవ రోజు శ్రీ దుర్గా దేవి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు,ఈ సందర్భంగా సతి సమేతంగా అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి బి పుష్ప దంపతులు,ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి - పోచారం ప్రేమల దంపతులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సతీమణి పోచారం సోని రెడ్డి. ఈపూజ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శంకర్ నాయక్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పోచారం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
ఉమ్మడి బీర్కూర్ మండల మాజీ ఎంపీపీ, నసురుల్లాబాద్ మండలం అంకోల్ తండా వాస్తవ్యులు లక్ష్మి శంకర్ నాయక్ ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు. ఉమ్మడి బీర్కూర్ మండల నాయకులు, బీర్కుర్ మండల మాజీ ఎంపీపీ లక్ష్మి శంకర్ నాయక్ భర్త శంకర్ నాయక్ అనారోగ్యంతో మరణించడంతో ఈరోజు అంకోల్ తండా లో శంకర్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. శంకర్ నాయక్ కుమారుడు దుర్కి సొసైటీ ఉపాధ్యక్షులు అరుణ్ కి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పోచారం.ఈ కార్యక్రమంలో నసురుల్లబాద్ మండల ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా కుమారి పూజ మహోత్సవ వేడుకలు....

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీలో గల శ్రీ కనక దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు దొన్కంటి సుజాత సాయిలు యూ డిసీల ఆర్థిక సౌజన్యంతో కుమారి పూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వరి టు వీలర్ మల్టీ షో రూమ్ యజమాని గాజుల అనుష రాజేశ్వర్ కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాదం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, మాతాస్వాములు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.



## స్వేచ్ఛాయుతమైన, పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.**
రాష్ట్రంలో జరగనున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ జిల్లాలో స్వేచ్ఛాయితంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విధంగా ఎన్నికల అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు 2 విడతలలో, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు 3 విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 24 గంటలలో ప్రభుత్వ కార్యాలయాలలో, 48 గంటలలో పబ్లిక్ ప్లేసెస్ లలో, 72 గంటలలో పూర్తిగా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, ఇతర ప్రచార సంబంధిత అంశాలను తొలగించడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించి సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని, సరైన అనుమతి లేకుండా నిర్వహించకూడదని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ సర్వేయలెన్సు టీం, స్టాటిస్టిక్స్ సర్వేయాలెన్స్ టీంలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, నోడల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ అందించడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్ ఇతర ఎన్నికల సంబంధిత ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, పెయిడ్ న్యూస్ సంబంధిం చి ప్రత్యేకంగా పర్యవేక్షించి సంబంధిత రాజకీయ పార్టీ, అభ్యర్థి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఎన్నికల ప్రవ ర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్, సంబంధిత శాఖల సమన్వయంతో సాధారణ పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, స్వేచ్ఛ వాతావ రణంలో శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.



## ఆస్పత్రిలో ఏజెన్సీకి బిల్లులు తగ్గించడానికి ఖండిస్తున్నాం...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ ప్రభుత్వ ఆస్పత్రిలో ఏజెన్సీలకు బిల్లులు తగ్గించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు పేర్కొన్నారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం బాన్సువాడ ఏరియా ఆస్పత్రి, ఎంసీహెచ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.బాన్సువాడ పట్టణంలో ఏరియా ఆస్పత్రి, ఎంసీఎచ్ ఆస్పత్రి కలిపి 200 పడకలు ఉండగా 150 పడకలకు సంబంధించి ఏజెన్సీకి ప్రభుత్వం బిల్లులు చెల్లించారన్నారు. ఇటీవల తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధికారులు బాన్సువాడ ఆస్పత్రి ఇన్ పేషంట్, అవుట్ పేషెంట్లలో 75 శాతం సెన్సెస్ తక్కువగా ఉందనే తప్పుడు సమాచారంతో 150 పడకలకు బిల్లులు కుదించారని ఆయన మండిపడ్డారు .ఆస్పత్రి నుంచి తప్పుడు రిపోర్టులు పంపడం వల్లే సమస్య ఎదురైందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాలతో పాటు పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక నుంచి ప్రతిరోజు ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ కలిపి 1,000 నుంచి 1,500 మంది పేషెంట్లు వస్తారని ఆయన అన్నారు.బాన్సువాడ ప్రభుత్వ ఆస్పత్రికి కాయకల్ప లాంటి అనేక అవార్డులు వచ్చాయని తెలిపారు. 150 పడకులకు బిల్లులు తగ్గించడం వల్ల సంబంధిత ఏజెన్సీ కాంట్రాక్టర్‌కు 150 పడకులకే బిల్లులు ఇచ్చారన్నారు. దీంతో పండుగ సందర్భంగా కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఎదురైందని ఆయనపేర్కొన్నారు.ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రేణుక, ధనుంజయ్, లక్ష్మణ్, మహేందర్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2న మాంసం విక్రయాలు బంద్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**




గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2న పట్టణంలో మాంసం విక్రయాలు నిర్వహించకూడదని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మంగళవారం ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలో మాంసం (కోళ్లు, చేపలు, మేకలు, గొర్రెలు, ఎద్దులు) విక్రయ షాపులు మూసివేయాల్సిందిగా సూచించారు. అదేవిధంగా పట్టణంలోని వివిధ హోటల్లో ఏ విధమైన మాంసము విక్రయించరాదని, గాంధీ జయంతిన జీవహింస చేయడం చట్టరీత్య నేరమని తెలిపారు. ఈ ఆదేశాలను మాంసం విక్రయ షాపుల యజమానులు ఎవరైనా ఉల్లంఘించి, మాంసం విక్రయిస్తే తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం తగిన చర్యలు తీసుకోవడమే కాక క్రిమినల్ చర్యలు సైతం చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# బీర్కూర్లో కూలిన ఇల్లు

**త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డ ఐదుగురు**

**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ**
శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దని ప్రభుత్వం, అధికారులు పదేపదే హెచ్చరిస్తున్నా ప్రజలు నిర్లక్ష్యం చేస్తూనే ఉన్నారు. ఈ నిర్లక్ష్యం ప్రాణాలకు ప్రమాదం తెస్తోంది. ఇటీవల నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలో రైస్‌మిల్ యజమానుల నిర్లక్ష్యం ఇద్దరి ప్రాణాలను బలి తీసుకుంది. ఆ సంఘటన మర్చిపోక ముందే కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో మరో ఘటన జరిగింది. మంగళవారం బీర్కూర్లో లక్క గంగాధర్‌కు చెందిన రెండంతస్తుల పెంకుటిల్లు భారీ వర్షాల కారణంగా కూలిపోయింది. ఇంటి పైకప్పు నుండి శబ్దం రావడంతో అప్రమత్తమైన గంగాధర్ కుటుంబం బయటకు వెళ్లడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది.

**తప్పించుకున్న కుటుంబం**

ఇంట్లో గంగాధర్, భార్య గంగామణి, మనవరాళ్లు శాంభవి, వైష్ణవి, వర్షశ్రీలు ఉండగా, శబ్దం విని వారు పొరుగింటికి వెళ్లిన కొన్ని నిమిషాల్లోనే ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోయినా ఆస్తి నష్టం జరిగింది.

**అధికారుల హెచ్చరిక**



"ఇప్పటికైనా ప్రజలు అప్రమత్తం కావాలి. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివాసం ఉంటే, మేమే నేరుగా రంగంలోకి దిగి ఖాళీ చేయించాల్సిన పరిస్థితి వస్తుంది" అని బీర్కూర్ తహసీల్దార్ భుజంగరావు హెచ్చరించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
01-10-2025


# ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ అధికారి ఎలక్షన్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఎన్నిలక కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్ ఉ ండకూడదని అన్నారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలకు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన వివరాలను అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఇప్పటికే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అధికారులు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎఫ్ఎస్టి, వీఎస్టి, ఎస్ఎస్టీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వివరించారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ముందుగానే వెళ్లి, ఆయా మార్గాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు విస్తృత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్‌లో సద్దుల బతుకమ్మ సంబరాలు

## ప్రజాసేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ



**టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్‌పల్లి**

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట సర్కిల్, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పురాతన శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ ప్రజాసేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్ సమన్వయంతో, ఫతేనగర్ పార్టీ జనరల్ సెక్రటరీ క్రాంతి ముదిరాజ్ పర్యవేక్షణలో ఈ వేడుకలు నిర్వహించారు. స్థానిక మహిళలు, ఆడపడుచులు తీరక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించి, డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా పోచమ్మ తల్లి గుడి ప్రాంగణానికి తీసుకొచ్చారు. బతుకమ్మ పాటలతో ఆడి పాడుతూ సాంప్రదాయాన్ని ఘనంగా కొనసాగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రోటోకాల్ కమిటీ సభ్యుడు సూరజ్ తివారి, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. రాజు ముదిరాజ్ కుమార్, కంచి రాజు, నగేష్, మల్లేష్, శ్రీనివాస్, చిట్టిబాబు, రాజు పటేల్, గణేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రూప్ 1 విజేతలను సన్మానించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్‌జిల్లా ప్రతినిధి**



జిల్లాలో గ్రూప్-1లో విజయం సాదించిన అధికారులను జిల్లా కలెక్టర్ రాజర్షి శ మంగళ వారం సన్మానించి శుభాకాంక్షలు తేలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవోగా ఎంపికా అయిన ఉట్నూరు మండలం కొత్తగూడ ప్రాంతానికి చెందిన తుడుం లవకుమార్ , బజార్ హాత్నూర్ మండలం గిన్నూర్‌కు చెందిన పాటిల్ జ్యోత్స్న గ్రూప్-1 పరీక్షలో విజయవంతంగా ఎంపీడీవో గా ఎంపిక. కవడం పట్ల కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను మర్యాదపూర్వకంగా కలసి, శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించి, రాష్ట్ర సేవలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలిసి వీరిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. గ్రూప్-1లో ఎంపిక కావడం ద్వారా తుడుం లవకుమార్, పాటిల్ జ్యోత్స్న విజయాలు ఇతరులకు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. వీరితో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు..

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి...

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ ఆంజనేయ నగర్ కాలనీ లో శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, కార్యక్రమం లో రవి మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు మన తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు...ఈ కార్యక్రమం లో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, దుర్గ మాత కమిటీ సభ్యులు కాలనీవాసులు, పాండు, ప్రభాకర్, గోపాల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో

# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

## ముఖ్యఅతిధిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పి.ఎ. సి చైర్మన్ గాంధీ..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



సద్దుల బతుకమ్మ పర్వదిన శుభసందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు కట్టమీద, శివమ్మ కాలనీ రామాలయం వద్ద డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆద్వర్యంలో సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిధిగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ హాజరవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ ఆల్విన్ కాలనీ డివిజన్ అడపడుచులందరు బతుకమ్మ ఆడడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ అందరికి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు విచ్చేసి బతుకమ్మ ఆడిన మహిళలందరికి కృతజ్ఞతలు తెలియచేసారు. ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా బతుకమ్మ పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. డివిజన్ ప్రలందరికి బతుకమ్మ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# లక్కారం సర్పంచ్ పోటీలో జాదవ్ ప్రేమబాయి

- సామాజిక కార్యకర్తగా ఆమె భర్త జాదవ్ రవి అనేక సేవాలు



**టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్‌జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం లక్కారం గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఈసారి ఘర్షణాత్మక పోటీ నెలకొననుంది. తాజాగా 42 శాతం బీసీ రిజర్వేషన్ అమల్లోకి రావడంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి ఎస్టీ మహిళలకు కేటాయించబడింది. దీంతో సర్పంచ్‌గా పోటీ చేయాలని భావించిన గిరిజన లంబాడా తెగకు చెందిన సామాజిక కార్యకర్త జాదవ్ రవి బరిలో నిలవలేకపోయారు. అయితే, గత కొన్నేళ్లుగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవలు అందించిన రవి, ఈ ఎన్నికల్లో తన సతీమణి జాదవ్ ప్రేమబాయిని పోటీలో దింపుతున్నారు. గ్రామ అభివృద్ధి, సామాజిక సేవలలో విశేష పాత్ర పోషించిన రవి, "ప్రేమబాయి గెలిచి వస్తే అదే నా గెలుపు" అని తన అనుచరులతో చెబుతున్నట్లు సమాచారం. స్థానికంగా కూడా ప్రేమబాయి బలమైన అభ్యర్థిగా పేరు తెచ్చుకుంటున్నట్లు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# పాక్‌లో పేలుళ్లు..కాల్పులు

## 13 మంది మృతి

## పారామిలటరీ కేంద్రానికి సమీపంలో ఘటన

**ఇస్లామాబాద్ :** పాకిస్తాన్‌లోని క్వెట్టా ప్రాంతం భారీ పేలుళ్లతో దద్దరిల్లింది. అక్కడే కాల్పుల మోత వినిపించింది. ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. ఆ భద్రతా సిబ్బంది లక్ష్యంగా దాడి జరిగినట్టు తెలుస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నగరంలో పారామిలిటరీ బలగాలకు చెందిన ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో పేలుళ్ల ఘటన చోటుచేసుకుంది. దాంతో దాని చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇండ్లు, భవనాల కిటికీ అద్దాలు పగిలిపోయాయి. అప్పటికే ఆందోళన చెందుతున్న ప్రజలకు కాల్పుల మోత వినిపించింది. ఈ వరుస ఘటనలు స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించాయి. దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు బలగాలు గాలింపు చేపట్టాయి. అత్యంత తీవ్రతతో జరిగిన పేలుడుకు గల కారణాలపై దర్యాప్తు జరుగుతోంది. క్షతగాత్రులను వెంటనే దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించారు. దాంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితిని విధించారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 13 మంది ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం.

# బాలానగర్ 'ఫ్రెండ్లీ పోలీసింగ్' లో మరో ముందడుగు...

## వృద్ధురాలి ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేత..

## సీఐ నర్సింహా రాజు

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో బాలానగర్ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్లో మరో ముందడుగు వేశారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు వృద్ధులు, దివ్యాంగుల కోసం సరికొత్త సౌలభ్యాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా, 65 ఏళ్ల వృద్ధురాలు సరికొండ భ్రమరాంబ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బాలానగర్ పోలీసులు, ఆమె ఇంటికి వెళ్లి, స్వయంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు వృద్ధురాలికి ఎఫ్ఐ ఆర్ (ఏఫ్ఐఆర్) కాపీని అందజేసి, అందులోని వివరాలను ఆమెకు చదివి వినిపించారు. ఈ వినూత్న ఎస్ఐ వినోద్ కుమార్, మహిళా కానిస్టేబుల్ నవనీత, కానిస్టేబుల్ నర్సింహా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ... పోలీసులంటే ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించి, వారి ప్రతికూల భావనను మార్చడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై వృద్ధులు, దివ్యాంగులు ఎఫ్ఐఆర్ కాపీల కోసం స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా పోలీసులే వారి ఇంటికి వెళ్లి అందజేస్తారని వెల్లడించారు. సున్నితమైన కేసుల్లో సివిల్ డ్రెస్సుల్లో వచ్చి ఎఫ్ఐఆర్ ఇస్తారని, అలాగే ప్రతి ఫిర్యాదుదారునికి వాట్సాప్ ద్వారా కూడా ఎఫ్ఐఆర్ పంపుతున్నట్లు వివరించారు. పోలీసుల సేవపై వృద్ధురాలు భ్రమరాంబ హర్షం వ్యక్తం చేస్తూ, సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ వినోద్, మహిళా కానిస్టేబుళ్లకు, ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతికి ధన్యవాదాలు తెలిపారు.

# మహబూబాబాద్‌లో జమాతే ఇస్లామియా హింద్ ఆధ్వర్యంలో సెమినార్

**టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

తన బోధనలతోనే కాకుండా, ఆచరణలో చూపిన సన్మార్గంతో ప్రపంచానికి దివ్యమైన దారిని చూపిన మహా ప్రవక్త మహమ్మద్ అని జమాతే ఇస్లామియా హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అజహరుద్దీన్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మెహబూబియా మసీద్‌లో జమాతే ఇస్లామియా హింద్ ఆధ్వర్యంలో ప్రవక్త మహమ్మద్ జీవన విధానం, సమసమాజ స్థాపనకై ఆయన త్యాగాలను గుర్తిస్తూ సెమినార్ నిర్వహించారు.వక్తలు మాట్లాడుతూ మహమ్మద్ చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి, పదవ యేట నుంచే ధార్మిక వ్యాపారంలో నిబద్ధతతో నడిచారని, గొర్రెలు మేపుతూ అభివృద్ధి చెందుతూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నారని తెలిపారు. సమానత్వం, న్యాయం, నైతికత లోపిస్తున్న ఈ కాలంలో ఆయన చూపిన శాంతి, సహనం, ప్రేమాభిమానాలను ఆచరించడం సమాజానికి అత్యవసరమని వివరించారు. తెలుగు అనువాదకుడు షేక్ భాసిత్ మహమ్మద్ ప్రవక్త త్యాగాలను చక్కగా వివరించారు. జమాతే ఇస్లామియా హింద్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ సత్తార్ మాట్లాడుతూ "మహా ప్రవక్త చూపిన మార్గాన్ని ముస్లిం సమాజం ఆచరిస్తూ, ఇస్లాం ఆచరణీయ పద్ధతులను కాపాడుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలీమ్ సాబ్, ఆరిఫ్ సాబ్, జాఫర్ సాబ్‌తో పాటు మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ బాషా, ఖాసిం, ఆసిఫ్ ఫకీర్, ఫరీద్, ఖలీల్, మౌజన్, ఇమ్రాన్ మజీద్ కమిటీ సభ్యులు, జేఐహెచ్ ప్రతినిధులు పాల్గొన్నారు.





since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
01-10-2025


# 68.5 లక్షల ఓటర్ల తొలగింపు

**బిహార్‌లో ఓటర్ల తుది జాబితా వెల్లడి**

**కొత్తగా 21.53 లక్షల ఓటర్ల నమోదు**

**మొత్తం ఓటర్ల సంఖ్య 7.42 కోట్లు**

న్యూఢిల్లీ/పట్నా : వచ్చే నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) దాదాపు 68.5 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించింది. గత జూన్ 24న 7.89 కోట్ల మంది ఓటర్లుండగా, మంగళవారం ప్రకటించిన తుది జాబితాలో 7.42 కోట్ల మందే ఉన్నారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తుది జాబితాలోనూ మరో 3.66 లక్షల మంది పేర్లను తొలగించడంతోపాటు కొత్తగా 21.53 లక్షల మందిని జత చేసింది. కేంద్రంలోని అధికార బీజేపీ ఆదేశాల మేరకే బిహార్‌లో పౌరసత్వ తనిఖీ తరహాలో ఎస్ఐఆర్ నిర్వహిస్తోందని విపక్షాలు దుమ్మెత్తిపోశాయి. కానీ, ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. దీంతో పౌరసత్వ తనిఖీ తరహాలో ఎస్ఐఆర్‌ను ఈసీ నిర్వహిస్తోందని, దీనికి చట్టబద్ధత ఉందా? అని సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. కాగా, 3 నెలలు సాగిన ఎస్ఐఆర్ తర్వాత గత ఆగస్టు ఒకటో తేదీన ప్రకటించిన ఓటర్ల జాబితాలో 65 లక్షల మందిని తొలగించింది. మృతులు, శాశ్వతంగా ఇల్లు మారిన వారు, పలు చోట్ల పేర్లు నమోదు చేసుకున్న వారు, జాడ తెలియని వారి పేర్లను పోలింగ్ బూత్ స్థాయి అధికారుల నిర్ధారణతో తొలగించినట్లు ఈసీ పేర్కొంది. ఇక, ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ప్రకటించే అనుబంధ జాబితాతో తుది ఓటర్ల జాబితాలో స్వల్పంగా మార్పులు చేర్పులుండొచ్చునని



ఈసీ వివరించింది. ఎస్ఐఆర్‌లో భాగంగా ఈసీ ఆదేశాల ప్రకారం 7.89 కోట్ల మంది ఓటర్ల జాబితాలో 2003 తర్వాత ఓటర్లుగా నమోదైన వారు పౌరసత్వంతోపాటు తమ అర్హతలను రుజువు చేసే పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టనున్నట్లు గత జూన్ 24న ప్రకటించిన ఈసీ.. తొలుత వచ్చే నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగే బిహార్‌లో ప్రారంభించింది. రెండు దశాబ్దాలుగా వార్షిక ఓటర్ల సవరణ మినహా తాజా ఓటర్ల జాబితాను రూపొందించేందుకే ఎస్ఐఆర్ చేపట్టామని గత జూన్ 24న ప్రకటించింది. దీనికి శరవేగంగా పట్టణీకరణ, తరచూ వలసలు, ఓటర్లుగా నమోదైన యువజనులు, మృతుల పేర్లు నివేదించకపోవడం, విదేశీ అక్రమ వలసదారుల పేర్ల నమోదు వంటి అంశాలు కారణాలని వివరించింది. ఈసీ ఆదేశాల ప్రకారం 1987 జూలై ఒకటో తేదీ నుంచి 2004 డిసెంబర్ రెండో తేదీ మధ్య జన్మించిన ఓటర్లు.. తమతోపాటు తల్లిదండ్రుల పత్రాలు సమర్పించాలి. ఈ నిబంధనలన్నీ 1955లోని పౌరసత్వ చట్టంలోనివే కావడం గమనార్హం. ఓటర్ల పౌరసత్వ తనిఖీకి ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రాజ్యాంగంలోని 326వ అధికరణం ప్రకారం ప్రస్తుతం ఓటరుగా పేరు నమోదు చేసుకునేందుకు వినియోగిస్తున్న ఫామ్-6 ప్రకారం పౌరసత్వ ధ్రువీకరణ అవసరం లేదు.

**పట్నాలో పెరిగిన 1.63 లక్షల మంది ఓటర్లు**

బిహార్ రాష్ట్ర రాజధాని పట్నా జిల్లాలో కొత్తగా 1.63 లక్షల మంది ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. పట్నా జిల్లాలోని 14 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ఆగస్టు ఒకటో తేదీన ప్రకటించిన 48.15 లక్షల మంది ఓటర్లకు ఇది అదనం. జిల్లాలో 22.75 లక్షల మంది మహిళా ఓటర్లు ఉండగా, డిఘా సెగ్మెంట్‌లో అధికంగా 4.56 లక్షల మంది ఉన్నారు.

## పేదలకు సీఎం సహాయనిధి గొప్ప వరం

**బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీకి చెందిన పందిల్వార్ ఆకాష్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 1,00,000/- ఆర్థిక సహాయం మంజూరు అయింది. సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి మంజూరు పత్రాన్ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆపన్నహస్తమని, ప్రతి నిరుపేద రోగికి ఆర్థిక భరోసానిస్తోందని తెలిపారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా నిరంతరం సహాయం అందిస్తున్నారన్నారు. ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. వైద్య చికిత్సకు సహకారం అందించినందుకు గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కోనేరు రాఘవ ప్రసాద్, రాము, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిజేఆర్ స్టేడియంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు



టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ కార్పొరేటర్ వి పూజిత జగదీశ్వర్ గౌడ్, శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ పండుగ సద్దుల బతుకమ్మ సంబరాలు పిజేఆర్ స్టేడియం లో ఘనంగా నిర్వహించారు. వందలాది మహిళలు పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తెచ్చి సాంప్రదాయ గీతాల నడుమ ఆడిపాడారు. బతుకమ్మ ప్రత్యేకత ఏంటంటే ఒక్కో కాలనీ నుంచి వందలాది బతుకమ్మలు ఒకేచోట చేరి పూల పరిమళాలతో ఆ ప్రాంగణం అంబరాన్ని అంటేలా అలంకరిస్తాయి. ఐక్యత, సాంస్కృతిక సంపద, మహిళా శక్తి కి ప్రతీకగా నిలిచే ఈ బతుకమ్మ సంబరాలు పిజేఆర్ స్టేడియంలో అంబరన్నాంటాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్లు మెట్టు సాయి కుమార్, సోషల్ మీడియా చైర్మన్ సమ రామ్మోహన్ రెడ్డి, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# బాకీ కార్డు.. కాంగ్రెస్‌కు ఉరితాడు..

మొదటి పేజీ తరువాయి)..



తమిళనాడు వెళ్లిన రేవంత్ అక్కడ బ్రేక్ ఫాస్ట్ పథకం చాలా బాగుందని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ పథకాన్ని కెసిఆర్ ఎప్పుడో ప్రారంభించి కొనసాగించాలని గుర్తు చేశారు. రాష్ట్రంలో వర్షాలు కురిసి రోడ్లన్నీ గుంతలమయం అయినా పట్టించుకోని రేవంత్ ఫ్యూచర్ సిటీ కోసం ఆరు లైన్ల రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టడం ఏమిటని ప్రశ్నించారు. రైతులు,ప్రజల సంక్షేమం కోసం నిధులు లేవని చెప్పే కాంగ్రెస్ సర్కార్ కమీషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే బీహార్ ఎన్నికలకు వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో టికెట్ ఎవరికి ఇవ్వాలన్న విషయంలో గ్రామాల్లో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసి నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. పార్టీశ్రేణులంతా కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు కడవేరుగు రాజనర్సు, మా రెడ్డి రవీందర్ రెడ్డి, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, గుండు భూపేష్, పాల సాయిరాం, కూర మాణిక్య రెడ్డి, జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల అరవింద్ రెడ్డి, రాగుల సారయ్య, జంగిటి శ్రీనివాస్, శ్రీహరి యాదవ్, అహ్మద్, మల్లికార్జున్, నాగరాజు, శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో దసరా జరుపుకోవాలి

**మద్యం సేవించి గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ యాకూబ్**



టైమ్స్ ఆఫ్ వార్త-నాగారం

మండల ప్రజలు దసరా ఉత్సవాలను శాంతియుత వాతావరణ జరుపుకోవాలని అల్లరి చేసి గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ యాకూబ్ అన్నారు. స్థానిక ఎన్నికల దృశ్య ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు చేయకూడదని ఫ్లెక్సీలు ,బ్యానర్లు కట్టడం నిషేధమని అదేవిధంగా వాట్సఅప్ గ్రూపులలో పార్టీలకు సంబంధించిన పోస్టులు పెట్టరాదని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నా వాళ్లపై ఎందుకు.. నాపై కక్ష తీర్చుకోండి

మొదటి పేజీ తరువాయి)..



ప్రజలకు నిజం తెలుసు. వారంతా చూస్తున్నారు. నేను కూడా మనిషినే. ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తుందనే నేను అక్కడ పర్యటించలేదు. త్వరలోనే వారిని కలుస్తా. కరూర్ ప్రజలు నిజాలు మాట్లాడినప్పుడు దేవుడే అలా మాట్లాడినట్టు అనిపించింది. త్వరలో అన్ని నిజాలు బయటకు వస్తాయి. మేం ఎలాంటి తప్పులు చేయకపోయినా, పార్టీ నాయకులు, స్నేహితులు, సోషల్‌మీడియా వినియోగదారుల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు' అని తన వీడియో సందేశంలో విజయ్ పేర్కొన్నారు. 'సీఎం సర్.. మీరు నాపై కక్ష తీర్చుకోవాలంటే నన్ను ఏదైనా చేయండి' అన్నారు. తాను ఇంట్లో కానీ, ఆఫీస్‌లో కానీ ఉంటానని, కానీ తన ప్రజల జోలికి వెళ్లొద్దన్నారు. తానేమీ తప్పు చేయలేదన్నారు. తన రాజకీయ జీవితం మరింత ఉత్సాహంతో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. శనివారం రాత్రి కరూర్‌లో విజయ్ ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. %సూశ్రీంశీ =ఘుం% - అమెరికా మా చేతులు కట్టేసింది పోలీసుల దర్యాప్తు, టివికె నేత అరెస్ట్ కరూర్ తొక్కిసలాట సంఘటనకు సంబంధించి సోమవారం రాత్రి పోలీసులు కరూర్ జిల్లా టీవీకే కార్యదర్శి మదియళగళన్‌ను అరెస్టు చేశారు. మరోవైపు పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు సంకేతాలు అందుతున్నాయి. పార్టీ సంయుక్త ప్రధాన కార్యదర్శి నిర్మల్ కుమార్ పేరు కూడా ఎఫ్ఐఆర్‌లో ఉంది. విచారణాధికారిగా ఉన్న డీఎస్పీని తొలగించి, ఆయన స్థానంలో అదనపు డిప్యూటీ ఎస్పీ ప్రేమానందన్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయన ప్రస్తుతం కరూర్ తొక్కిసలాట కేసులో కొత్త దర్యాప్తు అధికారిగా నియమితులయ్యారు. మరోవైపు విజయ్ ఉద్దేశ పూర్వక బలప్రదర్శన వల్లే ఈ దుర్ఘటన చోటు చేసుకుందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

## ఆహార కల్తీని అరికడతాం

మొదటి పేజీ తరువాయి)..




సిటీలో నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని, నేరాలను కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తానని సీపీ తెలిపారు. విజిబుల్, కమ్యూనిటీ పోలీసింగ్‌తో పాటు.. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తామన్నారు. నేరస్తుల విషయంలో మాత్రం కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. భూ కబ్జాలు, దందాలు, మల్టీలెవల్ మోసాలతో అమాయకులను మోసం చేసి రూ.కోట్లు కొల్లగొడుతున్న ఆర్థిక నేరగాళ్ల భరతం పడతామని హెచ్చరించారు.

**బెట్టింగ్ యాప్‌లపై కఠిన చర్యలు..**

ప్రజలను పీడిస్తున్న బెట్టింగ్, గేమింగ్ లోన్ యాప్‌లపై ఉక్కుపాదం మోపుతామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. గేమింగ్, బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను ఉపేక్షించేది లేదని అన్నారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టిపెడతామని, ముఖ్యంగా డ్రంకెన్ డ్రైవ్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. సిటీలో ఆహారకల్తీ అధికంగా జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఇకపై కల్తీ కేటుగాళ్ల ఆటలు సాగవని అన్నారు. ఇందుకోసం స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌తోపాటు మార్కెట్ ఇంటెలిజెన్స్ టీమ్‌లను రంగంలోకి దింపుతున్నట్లు చెప్పారు. పోలీస్ అధికారుల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని సీపీ తెలిపారు. పోలీస్ శాఖలో ఎంతో మంది అధికారులు 24 గంటలు కష్టపడి పనిచేస్తున్నారని, అలాంటి అధికారులకు తగిన గుర్తింపుతోపాటు అవార్డులిచ్చి ప్రోత్సహించాల్సిన బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. వారితోపాటు పోలీసులకు సహకరిస్తూ.. విలువైన సమాచారం అందజేసే ప్రజలను కూడా గుర్తించి వారికి తగిన ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఇక యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక, అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ స్మగ్లర్లను కటకటాల్లోకి నెట్టి, దేశం నుంచి బహిష్కరిస్తామని ప్రకటించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999